తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
17 నవంబర్ 2025
పేజీలు : 08



## విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి

- విజయ డెయిరీ ని సందర్శించిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

హనుమకొండ ప్రతినిధి నవంబర్ 16 (జనం సాక్షి ) :హనుమకొండ విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని విజయ డెయిరీని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విజయ డెయిరీ లో ప్రస్తుతం వినియోగిస్తున్న మిషనరీని మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పాల ఉత్పత్తిదారుల సమాఖ్య ప్రతినిధులతో మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పల్లెల్లో ప్రాణాలు తీస్తున్న నాటు సారా

- అధికారుల కళ్ల ముందే అక్రమ తయారీ
- అమ్మకాల యాధృచ్ఛిక దందా

ఆత్మకూరు, నవంబర్ 16 (జనంసాక్షి): నీరుకుళ్ళ గుడుంబాకు అడ్డగా మారింది. రాత్రి అయిందంటే చాలు గుడుంబా ప్రియులు గుడుంబాను సేవిస్తుంటారు. కొందరు ఎవరికి అనుమానం రాకుండా ప్యాకెట్లలో గుడుంబా అమ్మకాలను సైతం చేపడుతున్నారు. కొంతమంది గుడుంబానే వ్యాపారంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారని ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. బహిర్గంగా ఇంత తతంగం జరుగుతున్న సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులకు కొందరు స్వయంగా సమాచారం ఇచ్చిన తనకేమీ పట్టనట్టుగా మామూలుగా తీసుకుంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మళ్లీ నాటు సారా తీరని దాహంలా మానవ ప్రాణాలను లాగేస్తోంది. చవక ధరకు సులభంగా లభిస్తుందన్న కారణంతో పేద ప్రజలు నకిలీ మద్యం సేవించి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### సాయంత్రం అయితే చాలు గల్లీల్లో గ్లాసులు మోగుతాయి....

పలు పల్లెల్లో సాయంత్రం మొదలైన వెంటనే నాటు సారా విక్రయం ఊహించని రీతిలో పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. వృద్ధులే కాదు, యువత కూడా నాటుసారాకు బానిసలవుతుండటంతో కుటుంబాల్లో కలహాలు, అప్పులు, ఆరోగ్య సమస్యలు నిత్యకృత్యంగా మారిపోయాయని “ఇంటి సంపాదన అంతా మద్యం దుకాణాలకే పోతుంది. పిల్లల చదువు, కుటుంబ శాంతి అన్నీ నాశనమవుతున్నాయి. మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో గుడుంబా స్థావరాల పై దాడులు నిర్వహించి గుడుంబాను తయారు చేయకుండా అమ్మకాలు చేపట్టకుండా అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## మహబూబాబాద్‌లో వ్యభిచారంపై మెరుపు దాడి..




మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (జనం సాక్షి): మహబూబాబాద్ పట్టణంలోని వెంకటేశ్వర బజార్ ప్రాంతంలో కొంతకాలంగా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై స్థానికుల ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన డీఎస్పీ తిరుపతయ్య ప్రత్యేక దృష్టి సారించారు. కుటుంబాలు అధికంగా నివసించే ఈ ప్రాంతంలో జరుగుతున్న చీకటి దందాను అరికట్టే క్రమంలో పక్కా వ్యూహాన్ని రూపొదించారు. ఆయన సూచనల మేరకు, టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి బృందాన్ని రంగంలోకి దించారు. ఓ కిరాయి ఇంట్లో వ్యభిచారం జరుగుతుందన్న ఖచ్చిత సమాచారం ఆధారంగా, టౌన్ ఎస్ఐ సూరయ్య సిబ్బందితో కలిసి మెరుపుదాడి నిర్వహించారు. సోదాల్లో అంబాల శోభ, అంబాల రమతో కలిసి మొత్తం నలుగురు మహిళలు వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు. వారిని అక్కడికక్కడే అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. ఈ సంఘటనపై స్పందించిన ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ “పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వం. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం” అని హెచ్చరించారు.

## ఏజెన్సీలో అధికారిదే హవా...!

### అడ్డాగా ప్రవేట్ మినీ బ్యాంకులతో వసూల్ రాజా....!

కొత్తగూడ నవంబర్ 16 (జనంసాక్షి) : ప్రజల కష్టనష్టాలను తెలుసుకుని ప్రజలకు సేవ చేసి వారితో మమేకమై మంచి పేరు తెచ్చుకోవాల్సిన ఉన్నత అధికారి వసూళ్ల పర్వం మండల కేంద్రంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.మండల కేంద్రంలోని మినీ ప్రైవేట్ బ్యాంకుల ఆధీనంలో వసూలు జరుగుతున్నట్లుగా తెలుస్తుంది.ఆ ధ్రువీకరణ పత్ర నియామకాలతో వారి కుటుంబాన్ని నిలబెట్టుకోవాల్సిన ఆ కుటుంబ బాధితులు ఆ కుటుంబ భవిష్యత్ కోసం ఉన్నతాధికారి దగ్గరకు వెళ్లి వేడుకుంటే పైసలతో నే పనులు అన్నట్లుగా తెలుస్తుంది.ప్రజల ఆర్థిక లావాదేవీల సౌకర్యం కోసం ప్రవేట్ మినీ బ్యాంకులు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. కానీ ఈ అధికారి కోసమే ఏర్పాటు చేసినట్టుగా మండల కేంద్రంలో చర్చనీయంశంగా మారింది.ఆ శాఖ లో అధికారులదే ఆట...!ఈ ఏజెన్సీ మండల కేంద్రం పై ఉన్నత అధికారులు జరా కన్నెస్తే బాగుండు అంటూ ఆదివాసీ గిరిజన ప్రజలు కోరుకుంటున్నారు





## ఆలయ పునః ప్రతిష్టాపన ప్రారంభోత్సవంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఏలేటి

నిర్మల్ బ్యూరో, నవంబర్16(,జనంసాక్షి) దిలావర్ పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ దేవాలయం, మరియు పెద్ద పోచమ్మ దేవాలయాల పునః ప్రతిష్టాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రారంభోత్సవానికి శంకుస్థాపన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తక్కల రమణ రెడ్డి, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు నర్సారెడ్డి, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు, విడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహానగరాన్ని డల్లాస్ చేస్తానని ఖల్లాస్ చేశారు

- పేరు ప్రఖ్యాతలుగాంచిన జిల్లాను ముక్కలు ముక్కలుగా చేసి సర్వనాశనం చేసిన గత ప్రభుత్వం
- తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 16 (జనంసాక్షి)** :స్వరాష్ట్రంలో అధికారం చేపట్టిన గత పాలకులు వరంగల్ మహా నగరాన్ని డల్లాస్ చేస్తానని నమ్మబలికి ఖల్లాస్ చేసి జిల్లాను అన్ని విధాల విధ్వంసం చేసి అభివృద్ధిని అడ్డుకున్నారని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 1300 సంవత్సరాల ఉన్నత స్థాయి చారిత్రక నేపథ్యం, 10 వేల మందికి ఉద్యోగం కల్పించిన ఆజంజాహి మిల్లు, 10,000 మంది పేద మహిళలకు ఉపాధి కల్పించిన బీడీ పరిశ్రమ, తోళ్ల పరిశ్రమ, ఆసియాలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్, తెలంగాణ ఉద్యమ సారథ్యం కలిగిన వరంగల్ ఉమ్మడి జిల్లాను రాజకీయ, ఆర్థిక, కాంట్రాక్టు వ్యాపార మొదలగు స్వప్రయోజనాల కొరకు ముక్కలు చెక్కలు చేసి, జైలు భూములను తాకట్టు పెట్టి వందల కోట్ల రూపాయల అప్పులు వరంగల్ ప్రజల నెత్తిన మోపి అభివృద్ధిని అడ్డుకున్న గత పాలనలో దగా పడి, నయవంచనకు అవమానానికి, దగా పడి విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి పదిమంది శాసనసభ్యులను ఎన్నుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించారని, ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు కావస్తున్న సందర్భంలో ఇప్పటికైనా ఎలాంటి తత్సారం చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ముందే వరంగల్ మహా నగరాన్ని ఒకే వరంగల్ జిల్లాగా ప్రకటించాలని అన్నారు . తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర వేదిక కోఆర్డినేటర్ సోమ రామమూర్తి, విశ్రాంత అధ్యాపకులు,బాబురావు, ధర్మేంద్ర వ అధ్యాపకులు, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సంఘాన్ని మల్లేశ్వర్ ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, పల్లపు సమ్మయ్య రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు , రాచకొండ ప్రవీణ్, తెలంగాణ రైతు సంగం అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ చాపర్తి కుమార్ గాడ్గే పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 16 (జనంసాక్షి):** 43 వ డివిజన్ శ్రీ వెంకటేశ్వర కాలనీలో పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయమునకు భూమి పూజ శంకుస్థాపన పోలోజు భాస్కరాచారి మంత్రోత్సవాలతో పూజలునిర్వహిం చినారు. అనంతరం సత్యం కంప్యూటర్స్ చైర్మన్ గంట రవికుమార్, బండి ప్రవీణ్ స్థల దాత సహకారంతో కాలనీల అధ్యక్షుడు రవీందర్ సూచనల మేరకు కాలనీల గౌరవ అధ్యక్షులు రామానుజ జగదీశ్వర స్వామి శ్రీ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు నాగ బండి శ్రీనివాస్ గుప్తా తో పాటు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రంగరాజు రవి, కొండ బత్తుల అశోక్, సాంబయ్య, తేజవత్ దేవ్, రమేష్,రూబెన్,హరిప్రసాద్,వడిచర్ల ప్రసాద్,కవిత, శ్రీనివాస్, బోరిగం కుమార్ జూలపల్లి ప్రహ్లాదరావు, పత్తిపాక రవికుమార్ మరియు కాలనీవాసులు టీచర్స్ కాలనీ అధ్యక్షులు అనిల్ కుమార్ గణేష్ నగర్ కాలనీ అధ్యక్షులు మిరియాల శ్రీనివాస్ వినాయక నగర్ కాలనీ అధ్యక్షులు సుభాష్ రావు, సత్యసాయి నగర్ కాలనీ వాసులు తరిగల శ్రీధర్ తెలంగాణ కాలనీ అధ్యక్షులు పెద్ది ఎల్లయ్య మాలాద్రి రామాంజనేయ స్వామి శ్రీరామ్ నగర్ కాలనీ నిమ్మల సదానందం అశోక్ మరియు కాలనీల వాసులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వ్యక్తుల బైండోవర్



**బెల్లంపల్లి, నవంబర్ 16, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మైలారం గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న యాదవ్ పై దాడికి పాల్పడిన వ్యక్తులను ఆదివారం తహసీల్దార్ శ్రీనివాస్ ముందు బైండోవర్ చేసినట్లు నెన్నెల ఎస్సై ప్రసాద్ తెలిపారు. నెన్నెల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న యాదవ్ పై దాడి చేసి గాయపరిచిన కొమ్ము నాగయ్య, కొమ్ము రాజక్క, కొమ్ము మహేష్, కొమ్ము సాయికుమార్ లను తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు వివరించారు. మరోసారి ఇలాంటి దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ట్రాఫిక్ నిబంధనలపై పోలీసుల అవగాహన

**ఖానాపూర్ నవంబర్ 16 (జనంసాక్షి):** రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలపై వాహన చోదకులకు పోలీసులు అవగాహన కల్పించారు. ఆదివారం పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమావళిని అనుసరించవలసిన పద్ధతులను కూలంకుశంగా వివరించారు. రోడ్డు నిబంధనలు అతిక్రమించినా జరుగు అనర్థాలను కళ్ళకు కట్టినట్లు వివరించారు. వాహన చోదకులు వాహనాన్ని నడిపే సమయంలో పాటించవలసిన అంశాలు, ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన పద్ధతులను ఈ సందర్భంగా పోలీసులు స్పష్టం చేశారు. అలాగే రోడ్డు నిబంధనలను అనుసరించి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలను సరి చేసుకోవాలని, వాహన చోదకుడు లైసెన్సు తప్పనిసరిగా పొంది ఉండాలని రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలపై నిర్లక్ష్యం వహించితే వర్తించే చట్టాలను సైతం ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు రాహుల్ గైక్వాడ్, జ్యోతిమని లతోపాటు పోలీసు సిబ్బంది, వాహన చోదకులు, తదితరులు పాల్గొన్నారు.




## యువత రాజకీయాల్లోకి రావాలి



**బెల్లంపల్లి, నవంబర్ 16, (జనంసాక్షి):** యువత రాజకీయాల్లోకి రావాలని టీ ఆర్పీ నాయకులు పిలుపునిచ్చారు. యువత సేవా భావంతోనే నిజమైన ప్రజా రాజకీయాలు నిర్వహించబడుతాయని అన్నారు. ఆదివారం బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల కేంద్రంలో వాసాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో టీఆర్పీ పార్టీలో చేరారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న పోరాట స్ఫూర్తికి ఆకర్షితులై బీసీ రాజ్యాదికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతరం తోనే నూతన రాజకీయాలకు, ప్రజా రాజకీయాలు, న్యాయమైన, చట్టబద్ధమైన రాజకీయాలు సేవా భావంతో నిర్వహించబడతాయని అన్నారు. మేధావులు, విద్యావంతులు మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛందంగా పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. కలిసికట్టుగా ఉంటేనే మన రాజ్యాధికారం మనకు దక్కుతుం దని, ఎవరెంతో వారికంత ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. వచ్చేది బీసీల రాజ్యమే అని, పరాయి పార్టీ జెండాలను పక్కనబెట్టి, తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరి కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. ప్రజల పక్షాన కొట్లాడే, పోరాడే నాయకులకు, యువతకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్వాగతం పలుకుతుంది స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ లతీఫ్, జిల్లా నాయకులు పడాల శివతేజ, మండల నాయకులు చంద్రశేఖర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## పత్తి పంటను ధ్వంసం చేసిన అడవి పందులు



**నెరడిగొండ నవంబర్16(జనంసాక్షి):** మండలంలోనీ మాట్లొద్ది గ్రామానికి చెందిన రాథోడ్ కృష్ణ సాగు చేస్తున్న పత్తి పంట చెనులో పందులు గుంపులు గుంపులుగా రాత్రి వేళల్లో పొలాలపై విరుచుకుపడుతు పత్తి పంటను ధ్వంసం చేయడంతో రైతుకి భారీగా నష్టం వాటిల్లిందని, చేతికొచ్చిన పత్తి పంట కొమ్మలను పందులు పెద్ద ఎత్తున ధ్వంసం చేసి పొలమంతా నాశనమైంది. తన కళ్లెదుటే పంట నాశనం కావడంతో రైతు రాథోడ్ కృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.జరగిన నష్టంపై వెంటనే సంబంధిత బీట్ అధికారులు తన పంట నష్టాని కి ప్రభుత్వం నుండి తక్షణమే నష్టపరిహారం కల్పించాలని ఆయన ఫారెస్ట్ అధికా రులనువేడుకున్నారు. గ్రామస్థులు సైతం పందుల విపరీతమైన సంచారంపై ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ సమస్య పెరుగుతోందని ఆరోపించారు.మానవ ఆవాసాల దగ్గరికి వచ్చి పంటలను నాశనం చేస్తున్న పందులనునియంత్రించడానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, నవంబర్ 16, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆదివారం అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 354వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించా మన్నా రు. నేటి కార్యక్రమం పేరు చెప్పుకోవడానికి ఇష్టపడని గుప్త దాత సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించామన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషా న్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ అమూరాజుల రాజేశ్వర్, నాయకులు సరగడ సంపత్ రెడ్డి, ఆరెపల్లి ఆనంద్, రాములు, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, మాటూరి వరప్రసాద్, ఎండీ యూసుఫ్, చెందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్ నవంబర్ 16 (జనంసాక్షి):** నియోజకవర్గ కేంద్రంలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటే ల్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ లో ఆయన మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి క్షేత్ర స్థాయిలో ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదు పాయాల సమస్యను వెంటనే పరిష్కరించేందుకు ప్రణాళికలు చేస్తున్నా మన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పై ప్రత్యేక దృష్టి సారిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మార్నింగ్ వాక్ నిర్వహించిన ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మైనార్టీ సెల్ పట్టణ శాఖ అధ్యక్షుడు శౌకత్ పాషా, నాయకులు పరిమి సురేష్, జన్నారపు శంకర్, ఖాజా, ఉన్నారు.

# సేవాదళ్ కార్యక్రమానికి శ్రీకారం



**వరంగల్ ప్రతినిధి నవంబర్ 16 (జనంసాక్షి):** మల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వెండి సక్కుబాయి తన కళ్ళు ఆపరేషన్ చేయించుకొని వైద్య సేవలు పొందుచుండగా సేవాదళ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం దుగ్గొండి మండలం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో సేవాదళ్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సక్కుబాయి కి దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించినారు. కాంగ్రెస్ సేవాదళ్ కార్యక్రమంలో భాగంగా ఆమెకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం సేవాదళ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని,కష్టకాలంలో ఉన్న మండలంలోని ప్రతీ కార్యకర్తకు సహాయం అందించే దిశగా ఈ సేవాదళ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు,ఈ సేవాదళ్ కార్యక్రమం నిరంతర ప్రక్రియ గా కొన సాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ హింగే రామరావు, మాజీ ఎంపీపీ బూరుగు రవీందర్,యూత్, మండల అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్,బ్లాక్ కాంగ్రేస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ, మండల సీనియర్ నాయకులు గన్న ప్రమోద్, దారావత్ రాజు, యార నర్సిరెడ్డి,మట్ట స్వామి యాదవ్,బండారి ప్రకాష్, అకేలి ప్రవీణ్,శంకేసి రమేష్,కానుగుల కుమారస్వామి,కోట నరేష్, కుక్కమూడి రాజు, పొన్నాల మైపాల్, ఇజ్జగిరి నరేష్,మండల కార్యదర్శి జంగిలి రవి,గ్రామ శాఖ అధ్యక్షులు మహ్మద్ సర్వర్,అల్లాపురం ప్రదీప్, ఇట్టబోయిన ఐలయ్య, యశ్వంత్ లు పాల్గొన్నారు.

## పుల్లారెడ్డి స్మారక సభను జయప్రదం చేయండి

### సునారికారి రాజేష్



**ఖానాపూర్ నవంబర్ 16 (జనంసాక్షి):** విప్లవ ఉద్యమ నిర్మాత అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ స్మారక సభను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ పిలుపునిచ్చారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో గోడ ప్రతులను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 19వ తేదీన రాజధాని నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న స్మారక సభను న్యూ డెమోక్రసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ నాయకులు లింగన్న, ప్రసాద్, స్వామి, శ్రీనివాస్, రాములు, రాధ, కమల, గంగవ్వ, రాజవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## చాత్తాద శ్రీ వైష్ణవ వివాహ పరిచయ వేదికకు అత్యుత్తమ స్పందన



**నిర్మల్ బ్యూరో, నవంబర్16,(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ సంఘ భవనంలో ఆదివారం జరిగిన చాత్తాద శ్రీ వైష్ణవ వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని సంఘ జిల్లా అధ్యక్షులు వకుళాభరణం మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తోపాటు కరీంనగర్, నిజామాబాద్, మహారాష్ట్ర ప్రాంతాల నుండి వరులు-వధువులు హాజరయ్యారు. మొత్తం 59 జంటలు నమోదు, అందులో 9 వధువులు, 50 వరుల దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. ఈసందర్భంగా అసంఘం గౌరవ అధ్యక్షులు ధ్యాస్యం లిమ్బగిరి మాట్లాడుతూ వివాహం పవిత్రమైన బంధమని, పిల్లల భవిష్యత్తు, బాధ్యతలను పరిగణనలోకి తీసుకుని సరైన సమయంలో వివాహం జరిపించాలని సూచించారు. నిర్మల్ జిల్లాలో సంఘం పటిష్టంగా పనిచేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దాస్యం కృష్ణ స్వామి, ప్రధాన కార్యదర్శి అనంతశయనం మనోహర్ స్వామి, ధూప దీప నైవేద్యం ట్రస్ట్ సభ్యుడు నారాయణస్వామి, వకుళాభరణం కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట, నవంబర్ 16 (జనంసాక్షి):** సీసీ రోడ్లను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పరపెల్లి గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో రూ.20 లక్షలతో ఎస్సి సబ్ ప్లాన్ క్రింద మంజూరు అయిన సీసీ రోడ్లను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వట్టె తిరుపతి రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కడుదూరి సంపత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంది నారాయణ రెడ్డి, యువ నాయకులు వట్టె శ్రీనివాస్ రెడ్డి, కాసాని బాబు, రహిమోద్దీన్, ప్రభాకర్, సారయ్య, మోహన్ రెడ్డి, సారయ్య, కొమ్మాలు, కట్టయ్య, ఎల్లయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి పోచమ్మ ఎల్లమ్మ మొక్కులు తీర్చుకున్న న్యాయవాదులు




**సారంగాపూర్, నవంబర్ 16 (జనంసాక్షి):** సారంగాపూర్ మండలంలోని శ్రీ మహా అడెల్లి పోచమ్మ, ఎల్లమ్మ ఆలయాలలో జిల్లా జడ్జి శ్రీవాణి డిఎల్ఎస్ ఏ కార్యదర్శి రాధిక, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భవిష్యలు ఆదివారం ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు, సాధారణ స్వాగతం పలికారు. శ్రీ అడెల్లీ మహాపోచమ్మ ఆలయ పునర్నిర్మాణ విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు అనంతరం స్వర్ణ ప్రాజెక్టు సందర్శించారు. న్యాయవాదులు లింగా గౌడ్, ఎస్పై శ్రీ కాంత్ లు గౌడ్ సంగం సభ్యులు ప్రవీణ్ గౌడ్ రమేష్ గౌడ్ శేఖర్ గౌడ్, చంద్రమోహన్ గౌడ్ రాజేశ్వర్ గౌడ్ సంఘం సభ్యులు ఉన్నారు.

## సీనియర్ జర్నలిస్టు రాఘవులు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క

### నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు

**గణపురం, నవంబర్ 16 (జనంసాక్షి):** సీనియర్ జర్నలిస్టు కవి రచయిత, దివంగత సీనియర్ జర్నలిస్టు ముక్కెర రాఘవులు గౌడ్ ఏకైక కుమార్తె గౌతమి, వెంకటేశ్ ల వివాహ వేడుక భూపాలపల్లి మండలం మొరంచ పల్లి విజయ బాలాజీ గార్డెన్స్ లో జరగగా రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రితోపాటు ప్రముఖులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ లు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



## చంద్రపుల్లారెడ్డి వర్ధంతి సభ పోస్టర్ల విడుదల




**శ్రీరాంపూర్(జనంసాక్షి):** శ్రీరాంపూర్ లోని ఐఎఫ్టియు కార్యాలయంలో చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ పోస్టర్లను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు డి. బ్రహ్మానందం ఆదివారం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు విప్లవ ఉద్యమ అగ్ర నాయకుల లో చంద్ర పుల్లారెడ్డి ప్రముఖులని,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అమరవీరుల సంస్మరణ సభల సందర్భంగా నవంబర్ 19వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చంద్ర పుల్లారెడ్డి 41వర్ధంతి సభ నిర్వహించడంతో పాటు ఆయన చేసిన రచనల పుస్తక ఆవిష్కరణ చేయడం జరుగుతుందని తెలిపారు. వర్ధంతి సభకు,పుస్తక ఆవిష్కరణకు విప్లవకారులు మేధావులు హాజరు కావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి,శంకరి సత్యం,భీముని పోశం, సికిందర్,శంకర్, సుధాకర్,గోట్టే శ్రీనివాస్,సోమయ్య,సదానందం, మాడుగుల శంకర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకోం

### నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు మల్లేష్

**బెల్లంపల్లి, నవంబర్ 16, (జనంసాక్షి):** ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గట్టు మల్లేష్ హెచ్చరించారు. ఆదివారం ఆయన నెన్నెల మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ నాయకుడు కొయ్యల ఏమాజీకి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను విమర్శించే అర్హత లేదన్నారు. ఏమాజీ ఎన్ని చోట్ల తాను లాయర్ అని చెప్పి అక్రమ వసూళ్లు చేశాడో తమ వద్ద చిట్టా ఉందని అన్నారు. ఎమ్మెల్యేపై అవాకులు చవాకులు పేలితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. ఇప్పటి ఓపిక పట్టామని, ఇకముందు గాలి వార్తలతో ఆరోపణలు చేస్తే సహించబోమన్నారు. ఎలాంటి మచ్చ లేని ఎమ్మెల్యే గడ్డం వినోద్ పై బట్ట కాల్చి మీద పారేస్తే చూస్తూ ఊరుకోబోమని అన్నారు. ఇకముందు ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని గట్టి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు తోట శ్రీనివాస్ పటేల్, చెన్నోజు శంకరయ్య, గట్టు బానేష్, తోడే బాపు, సందనవేణి రాజేష్, పున్నపురెడ్డి పోచి రెడ్డి, మోహిద్ పాల్గొన్నారు.



# అనారోగ్యంతో జల్లి మాజీ సర్పంచ్ మృతి

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**చెన్నారావుపేట, నవంబర్ 16(జనం సాక్షి):** మండలంలోని జల్లి గ్రామ మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఆయన అమృతదేహం పై నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ తో పాటు అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.జక్క కొమురయ్య సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామానికి అనేక సేవలందించారని ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఆయన వెంట బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు లెక్కల విద్యాసాగర్ రెడ్డి, నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, చెన్నారావుపేట మాజీ జడ్పిటిసి బానోతు పత్తి నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు కొండవీటి ప్రదీప్ కుమార్, అమ్మ రాజేష్, ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షులు చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కుండె మల్లయ్య, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్, యూత్ మండల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు



భీమదేవరపల్లి:నవంబర్ 16 (జనం సాక్షి72వ అఖిల భారత సహకార వారోత్సవాల భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం ప్రధాన కార్యాలయంలో ఆదివారం వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి దీపప్రజ్వ జ్యోతి వెలిగించి వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించే సహకార వారోత్సవాలు సహకార ఉద్యమాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర అపారమని మారుతున్న ప్రపంచ పోటీశక్తికి అనుగుణంగా వ్యాపార నమూనాల్లో కొత్త ఆవిష్కరణలను అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమకాలీన అవసరాలకు అనుగుణంగా సేవలను విస్తరించడం నూతన మార్గాలను అన్వేషించడం సహకార రంగానికి కీలకమని చెప్పారు.ఈకార్యక్రమంలో అతిథులుగా ఎల్. యాకూబ్ (ప్రిన్సిపాల్, సహకార శిక్షణ కేంద్రం, వరంగల్),నాగ నారాయణ (అసిస్టెంట్ రిజిస్టర్ లెక్చరర్, సహకార శిక్షణ కేంద్రం, వరంగల్),అఫ్గల్ (సీనియర్ ఇన్స్పెక్టర్, డీసీవో ఆఫీస్, హనుమకొండ),సంఘ జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు,సహకార సంఘం సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**గణపురం, నవంబర్ 16 (జనం సాక్షి ):** గణపురం బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకుడు మార్క సాయి గౌడ్– దీప్తిల వివాహ వేడుక ఏ ఎస్ ఆర్ గార్డెన్ లో ఆదివారంహాజరై నూతన వధూ వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి,మాజీ ఎంపీటీసీ లు మంద అశోక్ రెడ్డి,దాసరి రవి,గ్రామశాఖ అధ్యక్షులు హఫీజ్,మామిడి రమేష్,సీనియర్ నాయకులు ఉడుత సాంబయ్య,తోట శ్రీనివాస్,పిన్నింటి శ్రీనివాస్ రావు,యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, పిన్నింటి మణిదీప్ రావు, ఎండి ఇమ్రాన్,ఎండి వాజిత్, సాయిరాం, చక్రి, సందీప్, అభి, సోన్ను, నందు,నిఖిల్,వడ్లకొండ రాహుల్, రాకేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.



# రజకులను ఎస్సీల్లో చేర్చాలి

### అధ్యక్ష ఉపాధ్యక్షులు గోపి. మిన లాపురం జలంధర్




**బచ్చన్నపేట నవంబరు 16 ( జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చాకలి కులాన్ని ఎస్సీల్లో చేర్చాలని తెలంగాణ రజక సంఘం రిజర్వేషన్ పోరాడు సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి. ఉపాధ్యక్షుడు మినులాపురం జలంధర్ అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ 78 సం.ల స్వతంత్ర భారత దేశంలో రజకుల బతుకులు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఆధునిక కంప్యూటర్ యుగంలో కూడా విద్యా రంగంలో , ఉద్యోగ , ఆర్థిక రాజకీయ సామాజిక అలాగే ఉన్నారని మనిషి సేవ కులవృత్తి చేసే దోబిలకు భిన్న రిజర్వేషన్లు ఉండటం దేనికి సంకేతమే పాలక ప్రతిపక్ష నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. బీహార్ రాష్ట్రంలో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నందున ముగ్గురు రజక నాయకులు ఎమ్మెల్యేలుగా గెలుపొందడం అందుకు నిదర్శనమని వారన్నారు.78 సం.లుగా బీసీలో రజక కులస్తులు ఉండటం చేత ఎలాంటి సంక్షేమ పథకాలకు నోచుకోక పోవడమే కాక విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందలేదు కనీసం ఇప్పుడైనా ఎంపీలు ఎమ్మెల్యేలు లోక్ సభలో అసెంబ్లీలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించే విధంగా చూడాలని కోరారు. అనంతరం . జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా పెనిమిల్లి వెంకటేష్ ను ఎన్నుకొని వారికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ,జిల్లా కమిటీ సభ్యులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి,జిల్లా కార్యదర్శి ఉల్లెంగుల రాజు, జిల్లా ముఖ్యసలహదారులు మడెల్పాటి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం పాపయ్య, దేవరకొండ మల్లేష్,దేవరకొండ రమేష్,పెలివెల్లి భారత్, రాజు,పి.శ్రీను ,పి.బాను,కాసర్ల రాజు,దేగెరి బాల్ రాములు, పి.శ్రీనివాస్,పోచంపల్లి చంద్రం,డి .మహేష్, డి.కనకయ్య ,సాతెల్లి ప్రశాంత్, పోచంపల్లి నాగరాజు ,పి.శ్రీనివాస్, పి.నర్సయ్య,డి.క్రాంతి ,కాసర్ల రాములుపి.చంద్రం ,బి.వెంకటేష్ , పి.భాను చందర్,పి.కర్ణాకర్,డి.మల్లేష్,డి.శ్రీను ,కోలిపాక శ్రీకాంత్,కె.శ్రీనివాస్ ,పి.బాల్, మిన్నలాపురం కుమార్, నర్సి ,పి.చందు ,డి.బిక్షపతి ,కె.సాయి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం అభివృద్ధి కోసం పాటుపడాలి



### అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి

**చెన్నారావుపేట, నవంబర్ 16 (జనం సాక్షి):** అంబేద్కర్ యువజన సంఘం అభివృద్ధి కోసం పాటుపడాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి అన్నారు. ఆదివారం మండలంలోని లింగగిరి గ్రామ శాఖ అధ్యక్షులు మాదారపు ప్రసాద్ అధ్యక్షతన స్థానిక అంబేద్కర్ భవనంలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశానికి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (1033/77) వరంగల్ జిల్లా అధ్యక్షులు మంకాల యాదగిరి పాల్గొని మాట్లాడారు.సభ్యులు సంఘంలో విధిగా ప్రాథమిక సభ్యత్వం తీసుకొని సంఘ పటిష్టతకు తోడ్పడాలన్నారు. సభ్యత్వం కలిగి ఉండి మండల శాఖ ఎన్నికలో పదవులు పొందుటకు అర్హులని సభ్యులకు సభ్యత్వం అనేది కీలకమని యువజన సంఘంలో గుర్తింపబడాలంటే సభ్యులకు సభ్యత్వం తప్పనిసరి అని సంఘ నిర్మాణంలో క్రియాశీలకంగా పనిచేయాలంటే సభ్యత్వం తీసుకొని మండల శాఖ ఎన్నికల్లో భాగస్వాములై అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు.జిల్లా ఉపాధ్యక్షులు, చెన్నారావుపేట మండల ఎన్నికల పరిశీలకులు మాదరపు మాణిక్యం మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్కరు సభ్యత్వం పొందిన వారే ఆయా గ్రామ, మండల, జిల్లా శాఖ పదవులలో హక్కు కలిగి ఉంటారన్నారు. అంతేకాక సంఘ నిర్మాణంలో భాగస్వామ్య బాధ్యత కలిగి ఉంటారని యువజన సంఘాలే గ్రామాల అభివృద్ధికి పట్టుకొమ్మలన్నారు. ఈనెల 23న జరిగే మండల శాఖ ఎన్నికకు ప్రతి గ్రామ శాఖ నుండి సభ్యులు బాధ్యత వహించి మండల శాఖ ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకొనుటకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్, గ్రామ శాఖ సభ్యులు మాదారపు రంజిత్, అభిషేక్, మైదం మాదారపు పవన్, మైదం సిద్ధు, మాదారపు ప్రణయ్, పసునూరి ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# జిఎంపిఎస్ నూతన మండల కమీటి ఎన్నిక

**పాలకుర్తి, నవంబర్ 16 (జనంసాక్షి)** గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) నూతన మండల కమిటీని ఆదివారం మండల కేంద్రంలోని జరిగిన జిఎంపిఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి సాదం రమేష్. హాజరై, నూతన మండల కమిటీని ప్రకటించారు. జి ఎం పి ఎస్ నూతన మండల అధ్యక్షులుగా మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన జిట్టబోయిన రమేష్ ను, మండల కార్యదర్శిగా గూడూరు గ్రామానికి చెందిన గడ్డి సమ్మయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు రమేష్. సమ్మయ్య మాట్లాడుతూ మండలంలోని గొర్రెల మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. అందుకోసం గ్రామాలలోని గొర్రెల పెంపకందారులు మాకు సహకరించాలని కోరారు. మా ఎన్నికకు సహకరించిన గొల్లకురుమలకు, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మోటే దేవేందర్, సాదం





రమేష్. జిల్లా నాయకులు బైకానీ ఐలేష్. నకీర్త యాకయ్య. సోసైటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

